05ATP14_05ATP14.qxd 14-10-2025 PM 10:42 Page 1



## టిడ్కో గృహాలను లబ్ధిదారులకు మంజూరు చేయాలని సిపిఐ నిరసన


తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు లేని నిరుపేదలకు టిడ్కో గృహాలను మంజూరు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా చిరంజీవియాదవ్ మాట్లాడుతూ టిడ్కో గృహాల పేరుతో సింగిల్ బెడ్రూమ్‌కు ఒకరేటు, డబుల్ బెడ్రూమ్‌కు ఒకరేటు, త్రిబుల్ బెడ్రూమ్‌కు ఒక రేటు చొప్పున 10 సంవత్సరాల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వంలో మున్సిపల్ అధికారులు ఇళ్లు లేని వారితో కంతుల వారీగా కట్టించుకున్నారని అయితే ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వలేదన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో టిడ్కో గృహాలను గాలికి వదిలేసిందన్నారు. వైసిపి హయాంలో టిడ్కో గృహాల్లో మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు మంజూరు చేయాలని పలుమార్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్యమాలు చేసినా ఫలితం లేదన్నారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 17 నెలలు కావస్తున్నా టిడ్కో గృహాల గురించి పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు డబ్బులు కట్టించుకున్న ప్రతి లబ్ధిదారునికి టిడ్కో గృహం మంజూరు చేసి అందులో మౌళిక వసతులు కల్పించాలన్నారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీరాములు, నాగేంద్ర, రత్నమయ్య, అబ్రహం, వీరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు జయరామిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు అనంత,తోపుదుర్తి


వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు జయరామిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు.

అనంతపురం రూరల్,అక్టోబర్ 14 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉషారాణి భర్త, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడైన జయరామిరెడ్డికి ఇటీవల గుండెపోటు వచ్చి హాస్పటల్లో చికిత్స పొంది హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ అయి అనంత రూరల్ మండలం కట్ట కింద పల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి నివాసంలో విశ్రాంతి తీసు కుంటున్న విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి అనంత జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్ రెడ్డిలు శోభా వరప్రసాద్ రెడ్డి నివాసానికి వెళ్లి సీనియర్ నాయ కుడు జయరామిరెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల గురించి వివరాలు అడిగి తెలుసుకుని ఇప్పుడు ఆరోగ్యం ఎలా ఉందని ఆయనను అడిగి తెలుసు కుని ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయనకు తెలిపారు. ఈ కార్య క్రమంలో రూరల్ మండల సీనియర్ నాయకుడు బోనగిరి మహానందరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, గంగులకుంట సుధీర్ రెడ్డి, లింగారెడ్డి, బాల నాగిరెడ్డి (బాబు ), అమర్ తదితరులు ఉన్నారు.

## గొడవలకు దూరంగా ఉండండి...!


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాసులు

ధర్మవరం రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో మంగళవారం యస్ ఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు గ్రామస్తులతో మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని, అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జీవించాలని, మహిళలపట్ల గౌరవంగా ప్రవర్తించాలని, పేకాటకు మద్యానికి బానిస కాకూడదని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని రూరల్ యస్ ఐ, శ్రీనివాసులు గ్రామస్తులకు తెలియజేశారు

## శ్రీకృష్ణదేవరాయలు మరణ తేదీని తెలిపే మొట్టమొదటి శిలాశాసనం గుర్తింపు.

కొత్తచెరువు అక్టోబర్ 14 ప్రభాతవార్త.


శ్రీ కృష్ణదేవరాయలు మరణ తేదీని తెలిపే మొట్టమొదటి శిలాశాసనం.

శ్రీ కృష్ణదేవరాయలు క్రీశ 1509 -29 కాలంలో విజయనగర సామ్రాజ్యాన్ని పాలించారు. 1524 సంవత్సరంలో ఖిబెల్గాం ఖి దండయాత్ర సిద్దమోతుండగా తన ఏకైక కుమారుడు తిరుమలరాయలు (6 సం) హత్య చేయబడటం, కుట్ర దారులు హత్యానేరాన్ని మహామంత్రి తిమ్మరుసుపై మోపడం, తిమ్మరుసు కళ్ళు పొదిపించి తమ్ముడు సాలువ గోవిందరాజు తో పాటు కారాగారంలో వేయడం జరిగింది. తరువాత వాస్తవాన్ని గ్రహించిన శ్రీ కృష్ణ దేవరాయలు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతాడు వారు ఎప్పుడు, ఎక్కడ, ఎలా మరణించిను సుమారు 490 సంవత్సరాలుగా స్పష్టత లేదు "క్రీ.శ. 2001 సం. ఫిబ్రవరి నెల 26వ తేది నాడే కర్ణాటక టుంకూరు జిల్లా హన్నేనహల్ల శ్రా గోపాలకృష్ణ దేవాళయంలో విశ్రాంతి తీసుకుంట KSRTC డ్రైవర్ ధన్వాల్ శిథిలాలలో ఉన్న ఒక శాసనాన్ని గుర్తించి మైసూరు పురావస్తు శాఖ, శాసన విభాగానికి ఫోను ద్వారా సమాచారం అంధించారు. ఆవిభాగపు డైరెక్టర్ (శ్రీడా కె. మునిరత్నం రెడ్డి తమ సిబ్బందితో వచ్చా శాసనాన్ని శుబ్రపరిచి ఖిఅదే శ్రీ కృష్ణ దేవరాయల మరణ తేదీని తెలిపే మొట్టమొదటి శిలాశాసనం గా ప్రకటించారు. కన్నడ శాసనం.పెనుగొండ రాజ్యం " హన్నేనహళ్ళి గోపాళకృష్ణ ఆలయంలోని పై శిలాశాసనాని బట్టి శ్రీ కృష్ణదేవరాయలు క్రీ.శ. 1529 అక్టోబర్ 17 వ తేది ఆదివారం మరణించారు. క్రీశ. 2025 అక్టోబర్ 17 వ తేది రాయలవారి 496 వర్థంతి సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలుకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు శ్రీ అప్పన్నగారి వెంగన్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మరియు చరిత్రకారులు తెలియజేయుచున్నారు.

## మూడు మండలాలకు వైఎస్ఆర్‌సిపి మండల పరిశీలకుల నియామకం

యల్లనూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త


సత్యనారాయణరెడ్డి, భోగతి ప్రతాప్‌రెడ్డి, రాఘవరెడ్డి

యల్లనూరు, పుట్లూరు, నార్పల మండలాల వైసిపి మండల పరిశీలకుల నియామకం చేపట్టారు. ఇందులో భాగంగా యల్లనూరు మండలం పరిశీలకులుగా రాఘవ రెడ్డి, పుట్లూరు మండలం పరిశీలకులుగా సత్య నారాయణరెడ్డి, నార్పల మండల పరిశీలకులుగా భోగతి ప్రతాప్‌రెడ్డిలు నియమితులయ్యారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌సిపి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త, మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ నిర్ణయం మేరకు వారిని నియమించినట్లు తెలియచేశారు.

## సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ అయిన ఫయాజ్‌బాష


సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ఫయాజ్‌బాష

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశానికి తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు, సీనియర్ నాయకులు ఫయాజ్‌బాష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్‌సిపి మాజీ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ అయి పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త



తాడేపలి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి, రాప్తాడు ఉరవకొండ నియోజకవర్గ పరిశీలకులు కొనుదుల రమేష్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వైఎస్ఆర్‌సిపి మాజీమంత్రి సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం.

## సిఐని కలిసిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంద్

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త


◄ సిఐని సత్కరిస్తున్న ఆనంద్

తాడిపత్రి పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన ఆరోహనరావును మంగళవారం సజ్జలదిన్నెకు చెందిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సిఐని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## చెర్లోపల్లిలో పంటకోత ప్రయోగాలు


పంటకోత ప్రయోగాన్ని పరిశీలిస్తున్న ఏఓ కాత్యాయని

పుట్లూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం ఏఓ కాత్యాయని ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఇందులో భాగంగా చెర్లోపల్లి గ్రామంలోని రైతులు ఎన్.సులోచనరెడ్డి, ఎం.దివాకర్‌రెడ్డిల మొక్కజొన్నపంట పొలంలో 5 ఇంటు 5 నిష్పత్తిలో పంటకోత ప్రయోగం నిర్వహించగా మొదటి రైతు పొలంలో 14.350 కిలోలు, రెండవ రైతు పొలంలో 13.500 కిలోల దిగుబడి వచ్చిందని ఏఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి చిన్ననాగిరెడ్డి, ఎంపిఇఒ సుధా రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ఆకుపూజలు

యల్లనూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## 16వ వార్డ్ వైసిపి ఇన్‌చార్జ్‌గా షరీఫా

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వైఎస్ఆర్‌సిపి మహిళా కార్యదర్శి షరీఫాను తాడిపత్రి పట్టణంలోని 16వవార్డు జయనగర్‌కాలనీ వైసిపి ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియమించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నంబులపూలకుంట, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మండల పరిధిలోని బత్తి నగర్‌పల్లిలో దాడులు నిర్వహించారు. దీంతో అక్కడ పేకాట ఆడుతున్న ఐదు మందిని పట్టుకుని, వారి వద్ద నుంచి 6005 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌పికుంట ఎస్ఐ తెలియజేశారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్లకు సన్మానం


డైరెక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

నల్లమాడ అక్టోబర్ 14 ప్రభాతవార్త

కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎంపికైన మండలంలోని వంకరకుంటకు చెందిన మణి కుమారి, జయరాం నాయకులను మంగళవారం బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక స్వాతి క్లినిక్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు బయారెడ్డి, డీలర్ మైలే శంకర, నారాయణ స్వామి, రమణ, గందోడి భాస్కర, కేశవరెడ్డి తదితరులు దుశ్యాలవ, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తామని వారు పేర్కొన్నారు. బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీతోనే సమన్యాయం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా నియమించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలకు తమ ఎంపికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, లక్ష్మీనారాయణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ ప్లానిటేషన్ పనులు పరిశీలన


మొక్కలు నాటుతున్న ఏ.పీడీ శకుంతల

నల్లచెరువు అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఓరువాయు గ్రామపంచాయతీ కుమ్మర వాండ్ల పల్లి ఆంజనేయ స్వామి అలయ భూములు పరిధిలో గల బ్లాక్ ప్లానిటేషన్ లో భాగంగా 110 మామిడి, టెంకాయ,అల్లి నేరదు చెట్లను నాటే కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు.ముఖ్య అదితిగా ఏ.పిడి శకుంతల విచ్చేసి ఆమె చేతులు మీదుగా మొక్కలు నాటి. పరిశీలించా.జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతన్నలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఓ మంజునాథ్. ఈసీ సుబ్బారెడ్డి. టీ రమేష్. టిడిపి సీనియర్ నాయకులు దేవేంద్ర గౌడ్. సతీష్ నాయుడు. నాగిరెడ్డి. లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన మాజీ మంత్రి పల్లె


నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఆమడగూరు మండలం తనకంటిపల్లికి చెందిన టిడిపి మద్దతురాలు, స్టోర్ డీలర్ గంగరాజు తల్లి గంగులమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకుని మృతురాలు గంగులమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. అలాగే మండలంలోని చినగానపల్లి పంచాయతీలోని కమ్మవారిపల్లి, ఆకులవారిపల్లిలోని టిడిపి కుటుంబ సభ్యులను పల్లె రఘునాథరెడ్డి పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాలేనాయక్, టిడిపి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, దేవర శ్యామ్‌బాబునాయుడు, రామచంద్రరెడ్డి, నంజప్ప, బిజెపి శరత్‌కుమార్‌రెడ్డి, గోవింద్‌నాయుడు, శంకర, మండల డీలర్లు రెడ్డప్ప, ప్రసాదు, ఓ.బాలు, ఆది, శంకర్‌నాయుడు, రమణ, ఈశ్వరప్ప, శీన, పెద్దక భాస్కర్‌రెడ్డి, నంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, రంగారెడ్డి, తుమ్మలరెడ్డి, నాగేంద్రరెడ్డి, హనుమంతురెడ్డి, బోడెప్ప, శ్రీనివాసులు, రామాంజినేయులు, భాస్కర్, కుమార్‌రెడ్డి, తదితరులు వున్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం


ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

నల్లచెరువు, అక్టోబర్ 14 ప్రభాతవార్త

నల్లచెరువు మండల పరిధిలోని కే పూలకుంట గ్రామం కే.పూలకుంట చెరువుకు కృష్ణా జలాలతో చెరువు నిండి మరువ సాగడంతో గ్రామ ప్రజలు. హిందూపురం పార్లమెంటు బీసీ సెల్ అధికార ప్రతినిధి గంగాధర. సంతోషాలు వ్యక్తం చేస్తూ గ్రామస్తులు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంటు బిసి సెల్ అధికార ప్రతినిధి గంగాధర్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క చెరులుకు నీటిని నింపుతారని. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క పథకం అమలు చేస్తుందని. తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేత మహమ్మద్. బూత్ ఇంచార్జ్ కుమార్.రమణ. అంజి. రాజు. కిష్టప్ప. టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాళికాదేవికి పంచామృతాభిషేకాలు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు వీర బ్రహ్మాం ఆచార్యులు అమ్మవారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళ హారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకోండి...!

ధర్మవరం రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ ఏపీవో సుధాకర్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధిపొందు తున్న ప్రతి జాబ్ కార్డు దారుడుప్రభుత్వాదేశానుసారం ఈ కేవైసీ తప్పనిసరి చేయించుకోవాలని తెలిపారు. ఈ కేవైసీ చేయించుకోని వారి జాబ్ కార్డ్ ఎలాంటి పనికి అర్హత సాధించలేరన్నారు కనుక జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పనికి అర్హత సాధించాలన్నారు. పీకేవైసీ చేయించుకునే విషయంలో ఎలాంటి సమస్యలున్నా గ్రామస్థాయిలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ సంప్రదించాలని తెలిపారు.

## మెనూ ప్రకారమే మిడ్డే మీల్స్

### మధ్యాహ్న భోజనం రుచిగా అందించాలి జిల్లా విద్యాశాఖ ఏడి వినయ్ మోహన్


భోజన నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం.

గోరంట్ల అక్టోబర్ 14 ప్రభాత వార్త

విద్యార్థులకు నాణ్యతగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వండి పెట్టాలని సత్య జిల్లా విద్యాశాఖ కార్యాలయం వినయ్ మోహన్ తెలిపారు, ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని జిల్లా పరిషత్ బూదిలి ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు,తప్పనిసరిగా విద్యార్థులకు నాణ్యతగా ఇవ్వాలన్నారు లేకపోతే చర్యలు తీసుకుంటా మన్నారు,ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బందితో మధ్యాహ్న భోజన పథకం పట్ల అడిగి తెలుసు కున్నారు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచనలు చేశారు.

## రైతుల ప్రదర్శన క్షేత్రం

### తగిన జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడులు.

రొద్దం. అక్టోబర్ 14 ప్రభాతవార్త.


రైతు దివాకర్ ను సన్మానిస్తున్న కంపెనీ ప్రతినిధులు.

రైతు తగిన జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు మెలకువలు పాటిస్తే ఎక్కువ దిగుబడులు వస్తాయని రైతు దివాకర్ తెలియజేశాడు పెద్ద కోడి పల్లి గ్రామానికి చెందిన బోయ దివాకర్ తన పొలంలో శ్రీరామ్ గోల్డ్ 609 రకానికి చెందిన మొక్కజొన్న పంట సాగు చేయగా ఎకరానికి దాదాపు 45 క్వింటాళ్లు దిగుబడి వచ్చేదానికి ఎక్కువ అవకాశం ఉందని రైతులకు కూడా యాజమాన్య పద్ధతిని సక్రమంగా పాటిస్తే రైతు నష్టపోయేదానికి అవకాశం లేదని తన రెండు ఎకరాల పొలంలో దాదాపు 250 మంది రైతులతో కంపెనీ ప్రతినిధులు పాల్గొని రైతు సదస్సు ఏర్పాటు చేశారు కంపెనీ ప్రతినిధులు తెలియజేస్తూ శ్రీరామ్ గోల్డ్ 609 పొలాన్ని దుక్కి చేసి వాతావరణ ప్రభావం చూసుకొని విత్తనాలు విత్తుకుని సక్రమమైన మార్గంలో యాజమాన్యం పాటిస్తే ఏ రైతు నష్టపోడని విత్తనం వేసినప్పటినుండి చివరి దశ కోత వరకు సరైన మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు పొందుతారని తద్వారా వారి జీవితాలను మెరుగుపరుచుకొని పిల్లలకు మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకునే విధంగా ఇతరులు ఆదర్శంగా తీసుకుంటారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు భాష మేనేజర్ సంజీవరెడ్డి డిస్ట్రిబ్యూటర్స్ రాజేశ్వరి రైతులు చంద్రశేఖర్ పాండు అశ్వర్థ గోవిందప్పఈశ్వరప్ప భర్త అంజనప్ప శ్రీరాములు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వార్డుల్లో ప్రజా సమస్యల ప్రత్యక్ష పరిశీలన...!

ధర్మవరం రూరల్, అక్టోబర్14, ప్రభాతవార్త


వార్డులో సమస్యలను పర్యవేక్షిస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం పట్టణం లోని లోనికోట ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించారు. బీజేపీ కార్యకర్తలు నందా, మధు విన్నపం మేరకు, మంగళవారం హరీష్ బాబు లోనికోట వార్డుకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలతో మాట్లాడుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాల్వలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసన వ్యాప్తి వంటి సమస్యలను ప్రజలు వివరించారు. వెంటనే హరీష్ బాబు మున్సిపల్ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి, కాల్వల శుభ్రత పనులను తక్షణమే ప్రారంభించాలనీ, శానిటేషన్ విభాగం పర్యవేక్షణను నిత్యకృత్యంగా నిర్వహించాలనీ కోరారు. అలాగే వీధి దీపాలు పనిచేయకపోవడం పై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను గమనించి, విద్యుత్ విభాగం సిబ్బందికి దీపాల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలనీ, రోడ్ల మరమ్మత్తు పనులపై వివరణాత్మక ప్రణాళిక రూపొందించాలనీ మున్సిపల్ అధికారులకు సూచించారు. పాడైన రోడ్లను తక్షణమే మరమ్మతు చేసి, అవసరమున్న చోట కొత్త రోడ్లు వేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజినీర్లకు సూచించారు. శానిటేషన్ సిబ్బంది సంఖ్యను పెంచి, చెత్త సేకరణను ప్రతి రోజూ పర్యవేక్షించాలని, ప్రజా ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ధర్మవరం పట్టణ అభివృద్ధికి ప్రతి చిన్న అంశాన్నీ గమనిస్తూ చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణం శుభ్రంగా ఉంటుందన్నారు.

## రంగు మారిన వరి ధాన్యం బహిరంగ వేలం

కనేకల్లు అక్టోబర్ 14 ప్రభాతవార్త


వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

వ్యవసాయ సంచాలకులు ( ఫారము ) కనేకల్ కార్యాలయము నందు ఏ డి ఏ నారాయణ నాయక్ అధ్యక్షత న మంగళవారం రబీ 202425 సీజను లో పండించిన వరి (ఆర్‌ఎన్‌ఆర్15048 రకము ) తడిచిన రంగు మారిన ధాన్యము బహిరంగ వేలము ద్వారా విక్రయించారు. ఈ వేలము నందు ఒక క్వింటాకు అధిక ధర రూ. 1550 చొప్పున పాడి సత్యనారాయణ మూర్తి కి వేలము ఖరారు చేశారు. ఈ కార్యక్రమము లో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 14-10-2025 PM 10:43 Page 1



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 18న రౌండ్ టేబుల్ సమావేశం

-పోస్టర్ల ఆవిష్కరణలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.రామప్పనాయక్



రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.రామప్పనాయక్ తదితరులు

ఉరవకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మెడికల్ కళాశాలలను పీపీపీ విధానం ద్వారా ప్రైవేటీకరించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన శనివారం ఉరవకొండ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్.రామప్పనాయక్ తెలిపారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో మంగళవారం ఆయన వివిధ సంఘాల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆర్.రామప్పనాయక్ మాట్లాడుతూ రౌండ్ టేబుల్ సమావేశానికి రాజకీయ పార్టీలు, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు, అన్ని రంగాల్లో వున్న మేధావులు తరలిరావాలని కోరారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్గ నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలని చేస్తున్న కుట్రను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులు కూడా ప్రైవేటు యాజమాన్యాల చేతుల్లోకి వెళ్తే పేదలకు ఉచిత వైద్యం అందని పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకునేలా వత్తిడి తేవడంలో భాగంగా జరుగుతున్న పోరాటంలో భాగంగా తొలిఅడుగుగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, వివిధ సంఘాల నాయకులు ముష్టూరు ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ తలారి తిప్పయ్య, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు ఓబయ్య, నాయకులు రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ జీఎస్టీ పన్నుల తగ్గింపు

- పట్టణంలో నిర్మాణ రంగానికి చెందిన దుకాణాల్లో ధరల తగ్గుదలపై ఆరా - మండల పరిషత్ కార్యాలయంలో వ్యపారులకు అవగాహన కార్యక్రమం



పట్టణంలో టైల్స్ దుకాణం యజమానితో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ పన్నులను తగ్గించి సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని ఎంపీడీవో బి.వి.రవికుమార్ అన్నారు. జీఎస్టీ స్లాబ్ రేట్ల తగ్గింపుపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఆయన ఏపీటీవో శ్రీలత, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, టీడీపీ నాయకులు ప్యారం కేశవానంద, మోపిడి గోవిందు, చాబాల ఎర్రిస్వామి తదితరులతో కలిసి పట్టణంలోని నిర్మాణ



వ్యాపారులకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం అధ్యాపకులు డా॥అయ్యన్న

రంగానికి సంబంధించిన వస్తువులు సిమెంటు, టైల్స్ తదితరాలను విక్రయించే దుకాణాలను సందర్శించి జీఎస్టీ తగ్గింపు రేట్ల అమలుపై ఆరా తీశారు. అనంతరం పట్టణంలోని మండలపరిషత్‌కార్యాలయంలో హోల్‌సేల్, రిటైల్ నిత్యవసరవస్తువుల దుకాణాలయజమానులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రభుత్వ డిగ్రీకళాశాల వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు డా॥అయ్యన్న పాల్గొన్నారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ సిమెంటుపై ఇదివరకు జీఎస్టీ పన్ను 28శాతం ఉండగా ఇప్పుడు 18శాతానికి తగ్గిందని, గ్రానేట్స్‌పై 18శాతం ఉన్న పన్ను 5శాతానికి తగ్గిందని వివరించారు. తగ్గిన జీఎస్టీ పన్నుల ధరలతోనే ప్రజలకు వస్తువులను విక్రయించాలని, బోర్డులను దుకాణాలవద్ద ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఘనంగా సహకార సంఘం అధ్యక్షులు నరేష్ పుట్టినరోజు వేడుకలు

మడకశిర అక్టోబర్ 14 ప్రభాతవార్త:



కేక్ తినిపిస్తున్న చంద్రశేఖర్

మడకశిర సహకార సంఘం అధ్యక్షుడు నరేష్ (కన్నా) జన్మదిన వేడుకలను మంగళ వారం సహకార సంఘం ఆఫీసులో ఘనంగా జరిగాయి. సహకార సంఘం డైరెక్టర్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నరేష్ కేక్ కట్ చేసి కేక్ ను అందరికి పంచిపెట్టారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నరేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను జరుపు కావాలని, రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను ఆధిరోహించి మరిన్ని పుట్టినరోజులు కలకలం జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, నరసింహప్ప, సహకార సిబ్బంది, హరీష్ నాయక్, హరీష్, మూర్తి, నాయకులు సీ.యల్.లెంకప్ప, రంగేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనిమేటర్ పై విచారణ చేపట్టిన అధికారులు

రొళ్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త:



సంఘాం సభ్యుల సమక్షంలో విచారణ చేపట్టిన దృశ్యం

మండలంలోని గిడ్డ బొమ్మన హళ్లి గ్రామాలో మారుతి, ధనలక్ష్మి మహిళ సంఘాల ఆనిమేటర్ మహిళ సభ్యులు చెల్లించిన రుణం సొమ్మును కాజేసిన కథనం మంగళవారం పలు పత్రికల్లో ప్రచురితమైంది. కథనాన్ని స్పందించిన ఉన్నత అధికారులు ఆనిమేటర్ తిమ్మరాజు పై మంగళవారం విచారణ చేపట్టారు. డిపిఎం ప్రాజెక్ట్ మేనేజర్ అరుణ ఆధ్వర్యంలో ఏపీఎం ,సంఘాల సభ్యులు, సీసీల సమక్షంలో విచారణ జరిగింది. ఈవిచారణలో ఆ నిమేటర్ తిమ్మరాజు ఒక సంఘంలో రూ. 2లక్షల, 50వేలు వరకు వాడుకున్నట్లు తెలిపాడు. ఈ నగదును తిరిగి చెల్లిస్తానని ఒప్పుకున్నట్లు అధికారులు వివరాలను వెల్లడించారు. ఈ విచారణలో మరిన్ని వాస్తవాలు తెలియాల్సి ఉంది.

## ఆడ దూడల పుట్టుకకు సెక్స్ సార్టెడ్ సీమెన్ సాంకేతికత

- జిల్లాకు 26,000 సెక్స్ సార్టెడ్ సీమెన్ డోసులు అందుబాటులోకి
- పశుపాలక రైతులకు ఉచితంగా పంపిణీ
- ఆడ దూడల సంఖ్య, పాల ఉత్పత్తి, రైతుల ఆదాయంలో పెరుగుదల ఆశాజనకం. -కలెక్టర్ శ్యాం ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) అక్టోబర్ 14 ప్రభాతవార్త:

పశుసంవర్ధక రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీసే విధంగా, శ్రీ సత్యసాయి జిల్లాలో సెక్స్ సార్టెడ్ సీమెన్ సాంకేతికతను జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారు. ఈ ఆధునిక సాంకేతికత ద్వారా పశువులలో ఆడ దూడలు పుట్టే అవకాశం ఎక్కువగా ఉండి, ఆడ పశువుల సంఖ్య పెరగడంతో పాటు పాల ఉత్పత్తి మరియు రైతుల ఆదాయంలో పెరుగుదల సాధ్యమవుతుంది. జిల్లాకు ఇప్పటివరకు మొత్తం 26,000 సెక్స్ సార్టెడ్ సీమెన్ డోసులు సరఫరా చేయబడి, వాటిని జిల్లాలోని పశుపాలక రైతులకు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పాలు ఉత్పత్తి గణనీయంగా పెరగడంతో పాటు, పశుసంవర్ధక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పశుపాలక రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. ఈ సాంకేతికత ద్వారా ఆడ పశువుల జనాభా పెరిగి, రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుంది అని పేర్కొన్నారు. అలాగే, అన్ని మండల స్థాయి వెటర్నరీ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం ఇవ్వడంతో పాటు, సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## జిఎస్టి తగ్గింపుపై షాపులు కార్మికుల వద్ద అధికారులు ప్రచారం

అమరాపురం అక్టోబర్ 14 ప్రభాతవార్త



ప్రచారం చేస్తున్న అధికారుల దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు జిఎస్టి ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించ డంతో దీనిపై ప్రతి షాపులవద్ద అదే విధం గా భవన నిర్మాణం చేస్తున్న కార్మికుల వద్ద అమరాపురం ఎంపీడీవో రామారావు, మండల విస్తరణాధికారి సుధాకర్ ల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న మహాదేవ్ స్టీల్ ట్రేడర్స్ యజమాని రామ్ చౌదరి ప్రస్తుతం ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో గృహ నిర్మాణం చేసే ప్రజలకు మరియు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని అధికారుల సమక్షంలో ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా జిఎస్టి తగ్గించి వస్తువులు అమ్మాలని ఎంపీడీవో, ఈ ఓ ఆర్ డి పేర్కొన్నారు. అదేవిధంగా ఎంపీటీసీ నాగభూషణ్ చేస్తున్న భవన నిర్మాణం వద్ద కూడా కార్మికులకు జిఎస్టి తగ్గింపు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ఈరన్న, నరేష్ బాబుతదితరులు పాల్గొన్నారు.. జీఎస్టీ ని తగ్గించడం ద్వారా పొందే ప్రయోజనాల వివరాలు కలిగిన కరపత్రాలను అందజేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మండల కో కన్వీనర్ చెన్నప్ప వినియోగదారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

అమరాపురం అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని హేమా మండల సమాఖ్య కార్యాలయం ఆవరణంలో మండలంలోని గ్రామైక్య సంఘాల వివో ఆనిమేటర్లు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగామండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప , మండల క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, హేమమండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాతమ్మ, ఉమా, మండల ఆనిమేటర్ల యూనియన్ అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి గౌరమ్మ తదితరులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఆనిమేటర్ల సమస్యలను పరిష్కరించడం హర్షించదగ్గ భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆనిమేటర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మూడు సంవత్సరాల కాల పరిమితి జీవో రద్దు చేయడంతో పాటు ఆనిమేటర్ల సమస్యలను పరిష్కారానికి కృషి చేయడంతో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిల చిత్రపటాలకు పాలాభిషేకం తో పాటుకేక్ కట్ చేసి అభినందన ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శకునప్ప, హేమావతి గిరీష్ ,నాగరాజు, వెలుగు సిబ్బంది మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలపై శిక్షణా తరగతులు

గుడిబండ అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో ఎఎస్ఓ భార్గవి, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ రైతు సేవా కేంద్రం అధికారులకు పంటకోత ప్రయోగాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ 2025 కు సంబంధించిన ఈ పంట ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని, పంటవేసిన ప్రతి ఒక్క రైతు వివరాలను పంట నమోదు ప్రక్రియలో పూర్తి చేయాలని అలా నమోదు చేయని అధికారులపై కఠినమైన చర్యలు తీసుకొంటామని రైతు సేవా కేంద్రం అధికారులకు తెలిపారు. పంటవేసి ఇంకా పంట నమోదు కానీ రైతులు ఎవరైనా ఉంటే అక్టోబర్ 20వ తేదీ లోపు రైతు సేవ కేంద్రం అధికారితో నమోదు చేయించుకోవాలని తెలిపారు. అలాగే మండలంలోని కరికెర, సిసిగిరి, తాళ్ళకెర రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతు సేవా కేంద్రం అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎఓ వీరనరేష్

## విద్యార్థుల ప్రతిభ జిల్లాకే గర్వకారణం

రాష్ట్రస్థాయిలో మెరిసిన విద్యార్థులకు హరీష్ బాబు సత్కారం ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడమే ఎన్డీఏ కూటమి లక్ష్యంహరీష్ బాబు

బత్తలపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ప్రతిభావంత విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందిస్తున్న హరీష్ బాబు తదితరులు

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విలువలు విధేయత సంస్కారం కలిగిన విద్యను నేర్పాలని మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని శ్రీజ్యోతిహై స్కూల్ కు మండల బిజెపి నాయకులతో కలిసి హరీష్ బాబు విచ్చేశారు. శ్రీజ్యోతి హైస్కూల్ విద్యార్థులు జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ ఉత్సవ్-2025 లో రాష్ట్రస్థాయి ప్రతిభా ఫైనల్ పోటీలలో గెలు పొందిన విద్యార్థి ధరణి, తల్లిదండ్రులను హరీష్ బాబు సన్మానించారు.



ప్రతిభావంత విద్యార్థులను అభినందిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి

అక్టోబర్ 12న హైదరాబాద్‌లో జరిగిన ఈ పోటీలల్లో బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. విద్యార్థి ఎం.ధరణి సేవ్ గర్ల్స్, విద్యార్థి చరణ్ సేవ్ బాయ్ చైల్డ్ అనే అంశాలపై ఆంగ్లంలో చేసిన ప్రేరణాత్మక ప్రసంగాలతో విజేతలుగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. విజేతలకు భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మెడల్స్ ప్రదానం చేసి అభినందించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మంగళవారం బత్తలపల్లిలోని శ్రీజ్యోతి హైస్కూల్‌ను సందర్శించి విజేతలైన విద్యార్థులు ఎం. ధరణి, చరణ్ వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యంను అభినందించారు. ఇలాంటి ప్రతిభావంతుల విద్యార్థులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవసరమైన ప్రోత్సాహం, సహకారం ఉంటుందన్నారు. విద్యారంగ అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలో ముఖ్యఅంశమన్నారు. అనంతరం ఎంజెపి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో సౌకర్యాలు ఎదురవుతున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలసి భోజనం చేసి ఆత్మీయంగా ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్యోతి హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ, పాఠశాల డైరెక్టర్ మిడతల ధర్మతేజ, బిజెపి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప, ధర్మవరం అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ కావేటి మల్లికార్జున, వడ్డే తిరుపతయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమాచారం బోర్డులో పేర్లు మార్పు

వార్త ప్రభావం





బోర్డులో ప్రస్తుత అధికారుల పేరు మార్చిన దృశ్యం

రొళ్ల అక్టోబర్14 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు సమాచార హక్కు కోసం ఏర్పాటు చేసిన బోర్డులో గత ఎంపీడీవో సరస్వతి బదిలీపై వెళ్లి 10 సంవత్సరాలు గడిచిన నేటికీ బోర్డుపై ప్రస్తుత ఎంపీడీవో పేరు మారలేదని ఈనెల 12న వార్త దినపత్రికల్లో "అధికారులు మారిన అవే పేర్లు"అను శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఈ కథనాన్ని స్పందించిన అధికారులు సమాచార బోర్డులో ప్రస్తుత ఎంపీడీవో నాగేశ్వర్ శాస్త్రి, సూపర్నిటెండేట్ ప్రసాద్ పేరును మార్చారు. అలాగే మండలంలో పలు గ్రామ సచివాలయ సమాచార బోర్డులో కూడా మారిన అధికారుల పేర్లపై కూడా దృష్టి సారిస్తే ఏసమాచారం పై ఏఅధికారిని సంప్రదించాలో ప్రజలకు సులభతరం అవుతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ కొల్లాపూరి అమ్మవారికి జ్యోతులను మోసిన మహిళలు



జ్యోతులను మోస్తున్న మహిళలు

రొళ్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త:

మండలంలో ప్రసిద్దిగాంచిన శ్రీ కొల్లాపూరి అమ్మవారికి పెద్దఎత్తున మహిళలు మంగళవారం జ్యోతులను మోసారు. మండలంలోని గుడ్డుగురేకి గ్రామంలో జాతర మహోత్సవం సందర్భంగా మహిళలు యువతులు భక్తి శ్రద్ధాలతో బియ్యంపిండితో జ్యోతులను అలంకరించుకొని గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి అర్పించి తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది.

## కర్ణాటకలోని గాయత్రి సిల్క్స్ వారిచే నార్సింపల్లి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

గోరంట్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం.

మండలంలోని నార్సింపల్లి పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కర్ణా టకలోని బెంగళూరు చెందిన గాయత్రి సిల్క్స్ ఆధ్వర్యంలో శ్రీనివాసులు నేతృతంలో బుధవారం పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం దాతలను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో స్థిరపడి ఉన్నప్పటికీ ఆంధ్రాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధులుగా మండల విద్యాశ్నాధికారి శ్రీ గోపాల్, గ్రామస్తులు రాజారెడ్డి స్కూల్ కమిటీ ఛైర్మన్ నరసింహులు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఆదినారాయ, .సుధాకర, కధంజప్పు, లక్ష్మీపతిష్ట, శివయ్య, శ్రీరాంనాయక్ రవీంనాలెర్లి, శ్రీరాములు సిరాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నం రావడం శుభ పరిణామం

సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్

సోమందేపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త



పాత్రికేయులతో మాట్లాడుతున్న ఉప్పర ,సగర కార్పొరేషన్ చైర్మన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతూ, ప్రపంచ ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి రావడం ఆంధ్రప్రదేశ్‌కి శుభపరిణామము ముని రాష్ట్ర సగర ఉప్పర (సంక్షేమ) మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రాముడు పేర్కొన్నారు మంగళ వారం రాత్రి కేలతో ఆయన మాట్లాడుతూ "పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, సమర్థవంతమైన నాయకత్వం ఉండటంతో ఆంధ్రప్రదేశ్ కి, గూగుల్, TCS,Accenture వంటి దిగ్గజాలు వస్తున్నాయ్" అని చెప్పడం జరిగిందని. దిలీ చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ బాబు, రాత్రింబవళ్ళు కష్టపడుతూ వివిధ కంపెనీల ప్రతినిధులతో గంటల కొద్ది చర్చలు జరిపి ఏపీకి పరిశ్రమలు తీసుకువస్తున్నారు అని కొనియాడారు, నేడు గూగుల్ కంపెనీతో జరుపుకున్న ఒప్పందం"దేశంలోనే 15 బిలియన్ల డాలర్ల ఎఫ్.డి.ఐ ను సాధించడం ఇదే తొలిసారి. ఒకప్పుడు హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ రావడంతో సాఫ్టవేర్ కంపెనీల అభివృద్ధికి గేమ్ చేంజర్ ఏవిధముగా అయిందో, ఇప్పుడు గూగుల్ కంపెనీ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్‌చేంజర్ అవుతుందిఅని 2లక్షలమందికి ఉపాధి దొరుకుతుంది అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు వడ్డీ సురేష్, రంగేపల్లి జనసేన నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో ఏమి జరుగుతోంది విజిలెన్స్ ఆఫీసర్స్ విచారణ

- వరుసగా జరుగుతున్న సంఘటనల ఫిర్యాదులపై సిబ్బందితో వ్యక్తిగత స్టేట్మెంట్లు నమోదు - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన ముగ్గురు అధికారుల విజిలెన్స్ బృందం

గోరంట్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త



విచారణ నిర్వహిస్తున్న అధికారులు.

పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను విజిలెన్స్ అధికారుల బృందం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలతో పాటు జరుగుతున్న పరిణామాలపై విజిలెన్స్ అధికారులు డాక్టర్. రఫిక్ భాష, సుజాత, ఏఓ ఓబులేసులు వైద్య సిబ్బంది అధికారులు సిబ్బందితో వేరువేరుగా ఒక్కొక్కరిని విచారణ చేపట్టారు, అదేవిధంగా ఇటీవల జరిగిన సంఘటనలు నేపథ్యంలో ఇప్పటికే సిబ్బందిపై ఫిర్యాదు రావడంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందించడం జరుగుతుం దన్నారు, అలాగే ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు సమయపాలన స్టాక్ రిజిస్టర్లు తదితర వాటిపై బిజినెస్ అధికారులు తనిఖీలు చేపట్టి, మెడికల్ ఆఫీసర్ ఆఫ్తాబ్ తో అడిగి తెలుసుకున్నారు, మంగళవారం విధులకు హాజరు కాని వైద్య ఆరోగ్య సిబ్బందికి నిమ్మలు జారీ చేయాలని ఆదేశాలు చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటన అడ్డుకుంటాం

సుగాలి ప్రీతి కుటుంబానికి న్యాయం చేసే వరకు మా పోరాటం ఆగదు

అంజి నాయక్ ABBSS రాష్ట్ర అధ్యక్షులు

సోమందేపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త



పాత్రికేయులతో మాట్లాడుతున్న ఏబిబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు

రాష్ట్రంలో ప్రతి సుగాలి కుటుంబానికి న్యాయం జరగ దానికి తాము ఎంత వరకు అయినా పోరా టం చేస్తామని ఏ బి బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజి నాయక్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ లోని ఒక కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న అమాయక అభం శుభం తెలియని గిరిజన బాలిక ను కొంతమంది దుర్మార్గులు అత్యాచారం చేసి హత్య చేస్తే ఇప్పటివరకు ప్రభుత్వాలు మారిన సుగాలి ప్రీతి కి ఆమె కుటుంబానికి తగిన న్యాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దీన్ని నిరసిస్తూ ఈ నెల 16 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనలు అడ్డుకుంటామని ఆంజనేయులు నాయక్ రాష్ట్ర అధ్యక్షులు అఖిలభారత బంజారా సేవా సంఘం పిలుపునిచ్చిందని తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక సుగాలి ప్రీతి కేసును సిబిఐకి అప్పజెప్పి తగిన న్యాయం చేస్తానని లేనిపోని అబద్ధపు హామీలు బూటకపు మాటలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ మొహం పెట్టుకొని ఇప్పుడు ఈ కర్నూల్ పర్యటనకు వస్తాడో తెలుపాలని అలాగే దేశంలోనే సీనియర్ ముఖ్యమంత్రి అని చెప్పుకున్న చంద్రబాబు నాయుడు ఒక గిరిజన బాలికకు జరిగిన అన్యాయం పట్ల ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదు అంటే గిరిజనులు అంటే ఎంత నిర్లక్ష్యం దీన్నిబట్టి అర్థమవుతుందని కాబట్టి రాష్ట్రంలోని యావత్ గిరిజనులందరూ ఈ పర్యటన అడ్డుకున్నందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## రామాయణ సృష్టికర్త వాల్మీకి విగ్రహానికి సాయం

-రూ.10 వేలు అందజేసిన...పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర -బూదిలిలో వాల్మీకి విగ్రహానికి...చంద్ర రూ.10 వేలు విరాళం



నగదును అందజేస్తున్న దాత చంద్ర

గోరంట్ల, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని బూదిలి గ్రామంలో నూతన నిర్మాణ దశలోని వాల్మీకి విగ్రహం ఏర్పాటు కోసం తన వంతు బాధ్యతగా వాల్మీకి సంఘ నేత, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర 10 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని మాధవరాయుని ఆలయం వద్ద విగ్రహం ఏర్పాటు నిర్వాహకులు బూదిలి సర్పంచు రామాంజనేయులు చేతికి దాత చంద్ర విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు నరేష్, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ జిల్లా సభ్యులు దేవరకొండ ఉమాశంకర్, వెంకటరమణయాదవ్, వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు పాయాల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ కంటి చూపు దినోత్సవం




విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఉరవకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం జరిగింది. ప్రపంచ కంటి చూపు దినోత్సవంలో భాగంగా ఉదయం



పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీ

తొలుత పట్టణంలో విద్యార్థినులతో కలిసి కంటి చూపు ప్రధాన్యతను తెలియజేస్తూ అవగాహన ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన కంటి పరీక్ష శిబిరంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆప్తాలమిక్ సిబ్బంది రఫీక్, ఉష 335 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని ప్రతి ఒక్కరూ కళ్ళను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, కార్యదర్శి కె.వేదమూర్తి, రీజినల్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల బరువు తగ్గించారు ఎంచక్కా విద్యార్థులు నడుచుకొస్తున్నారు

- న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో విద్యార్థులకు ఎంతో మేలు



పుస్తకాల బరువు తగ్గించడంతో సులబంగా నడిచి వస్తున్న విద్యార్థినీలు

అగలి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

గతంలో పుస్తకాల బరువు ఎక్కువ ఉండటం మూలంగా విద్యార్థులు పాఠశాల వదిలినప్పుడు పాఠశాలకు వెళ్లే తప్పుడు ఎంతో ఇబ్బంది కరంగా వెళ్లేవారు. ఈ సంవత్సరం నుంచి ప్రభుత్వం ఎంఇపి న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వల్ల పుస్తకాల బరువు తగ్గిచండంతో పాఠశాలకు రావడం, పోవడం విద్యార్థులకు సులభంగా మారింది. 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఈ పుస్తకాల బరువును మార్చారు. ఒక్కో సబ్జెక్టుకు ఒక టెక్స్ట్ పుస్తకం ఒక వర్క్ పుస్తకం మాత్రమే ఉంటుంది. 1 నుంచి 9వ తరగతి వరకు ఈ పుస్తకాల బరువును మార్చడంతోపాటు తగ్గించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లాంగ్వేజిలన్నీ ఒకే పుస్తకంలో ముద్రించారు. సోషల్, సైన్స్, మ్యాథ్స్ ఒక్కో సబ్జెక్టుకు ఒకే పుస్తకం ఉంది. ఇది కాక ఈ పుస్తకాల్లో సెమిస్టర్ సిస్టంను ప్రవేశ పెట్టారు. తెలుగు సబ్జెక్టులో 10 పాఠాలు ఉంటే ఐదు పాఠాలను ఒక సెమిస్టర్‌గా మరో ఐదు పాఠాలను రెండో సెమిస్టర్‌గా పుస్తకాలను ముద్రించారు. ఈ వెసులుబాటును కల్పించి పుస్తకాల బరువును తగ్గించి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లాంగ్వేజిలను ఒకే పుస్తకంలో ముద్రించడం ఆ టెక్స్ట్ పుస్తకాలను రెండు సెమిస్టర్ పుస్తకాలుగా విభజించడంతో సులబంగా విద్యార్థులు పాఠశాలకు తీసుకెళ్లి పాటాలు నేర్చుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీని ప్రవేశ పెట్టడంతో విద్యార్థులకు ఎంతో సౌకర్య వంతంగా ఉంది. పుస్తకాలను సులభంగా పాఠశాలకు ఎత్తుకెళ్లి చక్కగా చదువుకుంటున్నారు. ఒకకిలోమీటరో, అర కొలోమీటరో పుస్తకానలు మోసుకుని నడవడం విద్యార్థులకు ఇప్పుడు సులభంగా మారింది. ఇది ప్రభుత్వం ఎంతో ఉన్నతంగా ఆలోచించి ఈ విధానాన్ని ప్రవేశ పెట్టి పుస్తకాల భారాన్ని తగ్గించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షిస్తున్నారు.

## హోంగార్డు గోరంట్ల చింతకాయల శీన ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హోంగార్డు

గోరంట్ల పట్టణానికి చెందిన హోంగార్డు శ్రీనివాసులు సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయంలో హోంగార్డ్‌గా విధులు నిర్వహించే డ్రైవర్ చింతకాయల శ్రీనివాసులు సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. హోంగార్డు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడానికి ఆర్థిక వ్యవహారాలే కారణంగా తెలుస్తున్నాయి. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి వుంది.

## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు రూపా రాజా పిసీఎంఆర్ పాఠశాల విద్యార్థులు ఎంపిక...!



ఎంపికైన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం

ధర్మవరం రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండలపరిధిలోని నాగులూరు గ్రామం వద్ద గల రూప రాజా పిసిఎంఆర్ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల చైర్మన్ డైరెక్టర్ హర్షవర్ధన్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరెస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి కుస్తీపోటీలలో ఈవిద్యార్థులు పాల్గొంటారనితెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారిలో అండర్ 14 విభాగంలో జి. యశ్వంత్, అండర్ 17విభాగంలో మదన్, కార్తీక్,దిలీప్,జస్వంత్,లోహిత్,అండర్19 విభాగంలో అరుణ్ వశీకరణ్ జిల్లా స్థాయిలో జరిగిన కుస్తీ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. కుస్తీ కేవలం ఒక క్రీడా మాత్రమే కాదు అని, అది శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించే ఒక కళ అని తెలిపారు. ఎంపికైన పాఠశాల విద్యార్థుల ను చైర్మన్, కరెస్పాండెంట్, డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిఎస్‌టి పట్ల వ్యాసరచన పోటీలు



విద్యార్థులు పరీక్షలు రాస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు జిఎస్‌టి పట్ల అవగాహన కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టిపై ప్రజలకు అందే ప్రయోజనాల గురించి ఈ పోటీలను నిర్వహించి అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ ప్రసన్నకుమార్, సిఇఒ శ్రీరాములు, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## భవన నిర్మాణకార్మికుడికి సంధా రాఘువ చేయూత...!

ధర్మవరం, అక్టోబరు 14 (ప్రభాతవార్త)



బాధితునికి ఆర్థిక సాయం అందచేస్తున్న సందా రాఘవ,టీడీపీనాయకులు

ధర్మవరంలోని శివరాంనగర్ కాలనీకి చెందిన గౌరి అనే భవన నిర్మాణకార్మికుడు ఇంటి నిర్మాణం పనికి వెళ్లి ఇటీవల తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధా రాఘువ, జింకా పురుషోత్తం, సాయికృష్ణ, బేల్దారిమురళి, బిల్డర్ శరత్ లు భవన నిర్మాణ కార్మికుడు గౌరి ఇంటికి మంగళవారం వెళ్లి పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## పేద మధ్య తరగతి కుటుంబాలకు తగ్గన్నున్న భారం

సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమంలో తెదేపా నాయకులు

రొద్దం. అక్టోబర్ 14 ప్రభాతవార్త



తగ్గిన ధరలను ప్రజలకు తెలియజేస్తున్న కూటమి నాయకులు.

డబుల్ ఇంజన్ సర్కార్ సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ కార్యక్రమం కూటమి నాయకులు అధికారులు సచివాలయం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆర్ లోచర్ల గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు జీఎస్టీ గురించి తెలియజేయడం జరిగింది సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్ లోచర్ల గ్రామంలో ప్రజలకు జీఎస్టీ ద్వారా పేద మధ్య తరగతి ప్రతి పేద కుటుంబాలకు తగ్గనున్న భారాన్ని తెలియ చేయడం జరిగింది కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద మధ్య తరగతి కుటుంబాల ప్రజల అభ్యున్నతి కోసం పరితపిస్తుంటారని అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని సంక్షేమం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారని గత వైసిపి ప్రభుత్వంలో దాచుకోవడం దోచుకోవడం తప్ప పేద ప్రజలకు చేసిందేమీ లేదని కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలతో పాటు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భారత దేశంలోనే ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి తో ముందుకు పోతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నరహరి చిన్నప్పయ్య వెంకటరామిరెడ్డి అశ్వత్ నారాయణ మారెప్ప పంచాయతీ కన్వీనర్ మురళి వేమన్న ముత్యాలు నరసింహ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచి విత్తనాల వాడితే అధిక లాభాలు.

రొద్దం. అక్టోబర్ 14 ప్రభాతవార్త.



పొలంలో పండిన మొక్కజొన్న పంటను చూపిస్తున్న కంపెనీ ప్రతినిధులు

నాణ్యమైన విత్తనాలను వాడితే రైతుకు ఎక్కువ దిగుబడి వచ్చి అధిక లాభాలు వచ్చేదానికి అవకాశం ఉంటుందని బీద నపల్లి గ్రామానికి చెందిన రైతు అశ్వర్ తప్ప తెలియజేశాడు ఈ సందర్భంగా కావేరి సీడ్ కంపెనీకి చెందిన రిలాక్స్ 8577 హైబ్రిడ్ మొక్కజొన్న కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ ఏర్పాటుచేసిన రైతు వేసిన మొక్కజొన్న పొలంలో సదస్సు ఏర్పాటు చేసి దాదాపు 200 మంది రైతుల సమక్షంలో కంపెనీ ప్రతినిధులు డిస్ట్రిబ్యూటర్లు పాల్గొని విత్తనాలు పొలంలో వేసినప్పటినుండి పంట కోతకు వచ్చేవరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది రైతు అశ్వర్ తప్ప మాట్లాడుతూ రిలాక్స్ 8577 కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలు ఎకరాకు 45 క్వింటాళ్లు చొప్పున దిగుబడి వస్తుందని కార్యక్రమాన్ని ఉద్దేశించి హర్షం వ్యక్తంచేశాడు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అక్కులప్పా డిస్ట్రిబ్యూటర్ లింగప్ప కంపెనీ ప్రతినిధులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రధాని మోడీ చేతుల మీదుగా రాఘువంపల్లి రైతు మహిళ గంగమ్మకు ఘన గౌరవం.

రాఘువంపల్లి గంగమ్మతో టెలిఫోన్‌లో మాట్లాడిన మంత్రి సత్యకుమార్

గంగమ్మ కృషి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి ప్రశంశ

బత్తలపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త



మహిళా రైతును అభినందిస్తున్న హరీష్ బాబు

ఢిల్లీలో ఇటీవల జరిగిన ప్రధాని ధన్ ధాన్య యోజన మరియు సహజ వ్యవసాయ ధ్రువ పత్రం కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం రాఘువంపల్లి గ్రామానికి చెందిన సహజ వ్యవసాయ రైతు మహిళ సాకే గంగమ్మ, అన్నమయ్య జిల్లాకు చెందిన సురం శ్రీదేవి తో కలిసి దేశ గర్వకారణమైన ఘనతను సాధించారు. ఈ సందర్భంగా వారు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని, భారతీయ సహజ వ్యవసాయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే సామల చిత్రకళ మరియు ఎద్దుల బండి ప్రతిరూపంతో సన్మానించారు. ఈ సత్కారం భారతదేశ సహజ వ్యవసాయ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించే క్రమంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ఆత్మను ప్రతినిధ్యం వహించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గంగమ్మ ని అభినందిస్తూ – ప్రకృతి ముందుకు నడిపితే రైతులు ఎదుగుతారు, భారత్ అభివృద్ధి చెందుతుంది అని పేర్కొని, సహజ వ్యవసాయం పట్ల తన మద్దతును వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, రాఘువంపల్లి గ్రామానికి వెళ్లి గంగమ్మ ని స్వగృహంలో సన్మానించి, ఆమెను, మంత్రి సత్యకుమార్ యాదవ్ తో ఫోన్ ద్వారా మాట్లాడించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్, గంగమ్మ కి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ – మీరు ధర్మవరం ప్రాంతానికి గర్వకారణం. మీరు చూపించిన సహజ వ్యవసాయ నిబద్ధత మరెందరికీ ప్రేరణ కావాలి. త్వరలోనే మీ ఇంటికి స్వయంగా వస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ – ధర్మవరం ప్రాంత రైతులు సహజ వ్యవసాయం దిశగా ముందుకు సాగడం ఆనందకర విషయం. ప్రధాన మంత్రి మోడీ స్వయంగా ప్రశంసించిన గంగమ్మవంటి రైతులు మన ప్రాంతానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారన్నారు. హరీష్ బాబు వెంట మండల బిజెపి కన్వీనర్ భాస్కర్, సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప తదితరులు ఉన్నారు.

## రైతులు రసాయన ఎరువులు తగ్గించి జీవన ఎరువుల వాడకంపై దృష్టి పెట్టాలి...!

ధర్మవరం,అక్టోబర్14, ప్రభాతవార్త



రైతులకు సలహాలు సూచనలు చెబుతున్న ఏరువాక కోఆర్డినేటర్

రైతులు పంటల్లో రసాయన ఎరువుల తగ్గించి జీవన ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే రామ సుబ్బయ్య తెలిపారు. మంగళవారం ధర్మవరం మండల పరిధిలోని తుమ్మల గ్రామంలో రైతులకు జీవన ఎరువులపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామసుబ్బయ్య మాట్లాడుతూ జీవన ఎరువుల వాడకం వల్ల భూమిలో ఉన్న భాస్వరాన్ని కరిగించి పంటకు చేరుతుందన్నారు. రసాయనిక ఎరువులు వాడడం వల్ల వచ్చే ఖర్చు కంటే జీవన ఎరువుల తయారీకి తక్కువ ఖర్చు వస్తుందని వివరించారు. రైతులు వేరుశనగ నుంచి వేరుశనగ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి అధికలాభాలను పొందవచ్చాన్నారు. అదేవిధంగా జీవన ఎరువులు మరియు జీవ సిలింద్ర నాసికాలు ఎంత మోదాతులు ఉపయోగించాలి వాటి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో సాగుతున్న ప్రధాన పంటలు ముఖ్యంగా వేరుశనగ కంది మొక్కజొన్న వరి ఆముదం సాగు చేయ పడుతుందని ఈ పంటలకు రైజోబియం కల్చర్ ఆహార ధాన్యాలకు ఆజోటోబక్టర్ ఉపయోగపడుతుం దన్నారు భూమిలో కరగని స్థితిలో ఉన్న భాస్కరం ఎరువులు కలిగించడానికి ఫాస్పరస్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియా ఉపయోగపడుతుందని తెలిపారు. దీంతోపాటు లభ్యం కానీ పొటాషియం కలిగించడానికి పొటాషియం సాల్యుబ లైజింగ్ బ్యాక్టీరియా ఉపయోగపడుతుందని తెలిపారు. జీవ సిలింద్ర నాశన ట్రైకోడెర్మా విరిడి ఇది మొక్కలలో వేరు కుళ్ళు రాకుండా నివారిస్తుంది అన్నారు. అలాగే సుడోమోనస్ ఇది పంటల మీద పిచికారి చేసినప్పుడు మచ్చ తెగుళ్ల రాకుండా నివారిస్తుందని తెలిపారు కావున రైతు సోదరులు రసాయనిక మందులు మీదనే ఆధారపడకుండా జీవ సిలింద్రినాసిని వాడకం వల్ల ఖర్చుతగ్గి తెగుళ్లనివారణ తొందరగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విత్తన ధ్రువీకరణ అధికారి కే .నాగ శివయ్య, విత్తన ధ్రువీకరణ అధికారులు బి. కిరణ్మయి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ పై అవగాహన పెంపొందించుకోవాలి




జీఎస్టీ పై వ్యాపార సముదాయాల వద్ద అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సోమందేపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించి ప్రజలకు భారాన్ని తగ్గించి సూపర్ గిఫ్ట్ అందించిన సందర్భంగా వ్యాపార సముదాయాలు కు, ప్రజలకు అవగాహనకోసం ఎంపీడీఓ, సచివాలయఉద్యోగుల ఆధ్వర్యంలో అవగాహన, బైక్‌ర్యాలీ ఏర్పాటుచేశారు. మంగళవారం మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద నుండి నూతన వాహనదారులతో బైక్‌ర్యాలీ నిర్వహిస్తూ. ఎక్కువ శాతం జీఎస్టీ ఉన్న రేట్లు, జీఎస్టీ తగ్గించిన తరువాత ఉన్న రెట్లపై పక్కనే ఉన్న హార్డ్ వేర్ షాపులో విచారించారు. గతం కన్నా ప్రస్తుతం అన్ని రేట్లు తగ్గాయని, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, తగ్గిన రెట్లతోనే సరుకు అమ్ముతున్నామని షాప్ యజమాని వెంకటేష్ నాయక్ వివరించారు. మండలంలో వ్యాపారస్తులు తగ్గినరెట్లతోనే అమ్మకాలు జరపాలని, లేనిపక్షంలో వారిపై కఠినచర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి రామాంజినేయులు, ఏఓ నరసింగరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్లు సమ్మెకు సంఘీభావం తెలిపిన వైద్య సిబ్బంది



నల్ల బ్యాడ్జీలతో సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

గుమ్మఘట్ట అక్టోబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రం నందు పీ హెచ్ సీ మెడికల్ ఆఫీసర్స్ వారి న్యాయమైన డిమాండ్స్ అయిన 99 జీవో రద్దు, పీజీ కోర్స్ నందు సర్వీస్ కోటా పునరుద్ధరణ, టైం బాండ్ ప్రమోషన్స్ మరియు ఇతర డిమాండ్స్ సాధన కొరకు గత నెలరోజులుగా చేస్తున్నటువంటి ధర్నా కార్యక్రమానికి సంఘీభావంగా మంగళవారం గుమ్మఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో , సూపర్వైజర్లు ఆదిబయమ్మ,శాంతమ్మ, ఫార్మసిస్ట్ మణిమల, ల్యాబ్ టెక్నీషియన్ మాధవరెడ్డి స్టాఫ్ నర్సులు ఆస్మాసహి, పారిజాత, అటెండర్ శాంతి, ఎఫ్ ఎన్ ఓ పుష్పాలత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా మారెమ్మ ఉత్సవాలు



పూల హారతులతో మహిళలు

గుడిబండ అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కెఎన్ పల్లి గ్రామంలో మారెమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మారెమ్మ, శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి జాతర మహోత్సవాన్ని ఘనంగా జరిగాయి. అలాగే అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరించి కుంకుమార్చన, పాలాభిషేకం నెయ్యిఅభిషేకం, ఇత్యాదిపూజలను నిర్వహించారు. తదనంతరం గ్రామంలోని మహిళలు పూల హారతులతో అమ్మవారికి నైవేద్యంసమర్పించి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో జాతర మహోత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు కలగకుండా గుడిబండ సబ్ ఇన్స్పెక్టర్ రాజకుల్లయప్ప, ఏఎస్ఐ రమణ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేష్, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధి బాధ్యతలు అన్నపూర్ణ ఆదికే

గౌరవ అధ్యక్షులుగా నార్సింపల్లి రామలింగారెడ్డి, సినీ నిర్మాత జి.ఎం సురేష్.




నూతన కమిటీ ఎన్నికైన దృశ్యం.

గోరంట్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయ నూతన అభివృద్ధి కమిటీని బుధవారం గ్రంథాలయ అధికారి శ్రీధర్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఎంపిక కార్యక్రమాల్లో పట్టణానికి చెందిన అన్నపూర్ణ ఆదినారాయణ ను నూతన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రంథాలయ నూతన కమిటీ ఎన్నిక ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో నూతన కమిటీ ఎంపికలు భాగంగా గౌరవ అధ్యక్షులుగా నార్సింపల్లి రామలింగారెడ్డి, సినీ నిర్మాత పారిశ్రామికవేత్త జి.ఎం సురేష్, గౌరవ సలహాదారులుగా జయచంద్ర రెడ్డి, అధ్యక్షులుగా అన్నపూర్ణ ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, కార్యదర్శిగా బైసాని శ్రీనివాస్ గుప్తా, సంయుక్త కార్యదర్శిగా రమేష్ బాబు, కోశాధికారిగా మురళి, కృష్ణారెడ్డి లతోపాటు సభ్యులుగా నరసింహామూర్తి, బాషు సాహెబ్, బాబయ్య, వెంకటరామప్ప, కమిటీ కన్వీనర్ గా శ్రీధర్ లు ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పీ సీఈవో

పారిశుద్ధ్యం పనులు వేగవంతం చేయండి



ఎంపిడివో కార్యాలయం తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈవో

గుమ్మఘట్ట అక్టోబర్ 14 ప్రభాతవార్త

పారిశుద్ధ్య పనులను మంగళవారం మండలంలోని 75 వీరాపురం గుమ్మగట్ట మండల కేంద్రం లోని తనిఖీ చేసి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో అపరిశుభ్రత కు చోటు ఇవ్వకుండా మురికి కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ఆదేశించారు రోడ్డు ఇరువైపులా మురికి దిబ్బలు చెత్తాచెదారం దిబ్బల దిబ్బలుగా వేయకుండా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్దనే నియమించిన చోట చెత్తాచెదారం వీటికి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా పనులు



ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

వేగవంతం చేయించాలని ఎంపీడీవో జయరాములకు జడ్పీ సీఈఓ శివశంకర్ ఆదేశించారు గ్రామాలలోని ఇటువంటి అపరిశుభ్రత తావు లేకుండా రోడ్డుకిరువైపులా పరిశుభ్రంగా ఉంచుకొని మురికి దిబ్బలు లేకుండా కాలువలు శుభ్రంగా ఉంచుకొని గ్రామీణ అభివృద్ధికి సక్రమంగా పనులు చేయాలని సూచించారు అదేవిధంగా స్థానిక మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు కార్యాలయం చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రికార్డులు ఆన్లైన్ తదితర అంశాలపై ఆరా తీశారు పెండింగ్లో లేకుండా తగిన సమయానికి అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా ఎంపీపీ భవాని మండల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా స్థాయి నుంచి సహాయ సహకారాలు మారుమూల ప్రాంతమైన గుమ్మఘట్ట మండలానికి బడ్జెట్ కేటాయించి గ్రామాలలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఈసారి సర్వసభ్య సమావేశానికి మీరు కూడా హాజరయ్యి మండల సమస్యలను పరిష్కరించుటకు నీ వంతు కృషి చేయాలని సిఈవో ను కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాములు ఎంపీపీ భవాని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా అవకతవకలపై చేపట్టిన సంతకాల సేకరణ ..గౌని ప్రతాపరెడ్డి

కనేకల్లు అక్టోబర్ 14 ప్రభాతవార్త



సంతకాల సేకరణ చేపట్టిన గౌని ప్రతాప్ రెడ్డి

జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అన్న నినాదాలతో వర్గాల మర్కిగినా కణేకల్ కనేకల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ గౌని ప్రతాప్ రెడ్డి, దొంగ ఓట్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణకు విశేషమైన ఆదరణ లభించింది, ఈ ఒక్క రోజే దాదాపుగా వెయ్యి మందికి పైగా ప్రజలు ఓట్ చోరీ గద్దిచౌడ్ అన్న నినాదంతో గొంతు కలిపి దొంగ ఓట్లకు విరుద్ధంగా తమ సమ్మతిని తెలియజేస్తూ విరివిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కనేకల్ మండలంలో వందలాదిగా కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ఉన్నారని వారంతా ఏకమైతే కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఏంటనేది రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా తెలుస్తుంది అన్న విషయాన్ని గుర్తు చేశారు, ఓట్ చోరీ గది చోడ్ అన్న నినాదంతో దేశవ్యాప్తంగా ర్యాలీలు చేపడుతున్న తమ నేత రాహుల్ గాంధీ కి సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన సంతకాల సేకరణకు విశేష ఆదరణ ఇస్తూ సంతకాలు చేసిన కనేకల్ ప్రజానీకానికి గౌని ప్రతాపరెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, వారితోపాటు తుంబిగనూరు రాజేశ్వర్ రెడ్డి, గౌని రాఘవేంద్ర రెడ్డి, చెరువు దొడ్డి రాముడు, కనేకల్ మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా, ఆటో సలాం, నూర్ భాషా, షబ్బీర్, ఫక్రుద్దీన్, రాజు, ఖలీల్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

